సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

12న అల్బెండజోల్ మాత్రలు అందజేయాలి

- నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 3 : జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. ఇందులో భాగంగా ఈ నెల 12న ఇంటింటికీ వెళ్లి అల్బెండజోల్ మాత్రలు అందజేయాలని సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1 నుంచి 2 ఏళ్లలోపు పిల్లలకు సగం మాత్ర, 2నుంచి 19 ఏళ్లలోపు వారికి ఒక మాత్ర చొప్పున ఇచ్చి నమిలి మింగేలా చూడాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీవో ఆశాలత, డీఆర్డీవో పురుషోత్తం, డీపీఆర్వో శ్రీధర్, డీడబ్ల్యూవో నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఓటింగ్ యంత్రాలపై అవగాహన ఉండాలి

ప్రతి ఓటరుకు ఓటింగ్ యంత్రాలపై అవగాహన ఉండాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఈవీఎంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓటర్లు ఓటింగ్ యంత్రాల పనితీరు, సాంకేతికతను స్వయంగా తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యనభ్యసించాలి

భూపాలపల్లి రూరల్/గణపురం, ఫిబ్రవరి 3 : విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యనభ్యసించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ అన్నారు. శనివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన ప్రతిష్ట సౌజన్యంతో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా లక్ష్మణ్‌తో పాటు సీఎంవో కిషన్‌రావు, ఏసీజీ మండల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు, షీల్డ్, ప్రశంసా పత్రాలు అందజేశారు. పోతర్ల సతీశ్, రాంధన్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. కాగా, గణపురం మండలం బస్వరాజుపల్లిలోని నేతాజీ ఉన్నత పాఠశాల విద్యార్థిని మడికొండ సుష్మశ్రీ ద్వితీయ స్థానం సాధించగా, కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య తదితరులు అభినందించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 3 : విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని భూపాలపల్లి డీటీవో సందాని సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ క్రియేటివిటీ హై స్కూల్లో కరస్పాండెంట్ ఎం కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమంలో డీటీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడొద్దన్నారు. జంక్ ఫుడ్ వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, పోషక విలువలతో కూడిన పండ్లు, కూరగాయలు తినాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సంగీత, డైరెక్టర్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★WGL-HYD Highway కి Prime Locations లో DTCP Approved Plots కలవు. Site Visit కొరకు సంప్రదించండి. Call: 7095422395
NTW-000

HOUSE FOR SALE

★Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427 Sq.yds. House for Sale, Cont: 9951635544, 8106263785.
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

CHANGE OF NAME

I, MERUGU SUJATHA (New Name), prevously called KANUKUNTLA SHOBHARANI (Old Name), and Residing at H.No. 23-3-14, New Shayampet, Hanumakonda Dist-506001. TS, India, and solemnly Declare.

CHANGE OF NAME

★I, MOHAMMED KHAJA PASHA S/o MOHAMMED MAQBOOL AHMED of my minor Daughter name as SHAHESTHA ZABEEN have changed my daughter name to SHAISTA JABEEN R/o H.No. 14-6-91, Nizampura, Warangal T.S-506002.
NTW-000

★I, CHEETY SAI KRISHNA, R/o. 1-1-693, Bheemuni Dubba, Korurla Mandal, Jagityal-505 326, T.S. Changed My Name as CHEETI SAIKRISHNA, S/o. Cheeti Praveen Kumar.
NT-319693

★I, KUNDURU SWARUPA RANI, R/o. 2-11-62/4/1, Hanmanth Rao Nagar, Gopalpur, Vidyaranyapuri, Hanamkonda-506 009. Changed My Name as SARVA SWARUPA RANI, W/o. Kunduru Vijaya Bhasker Reddy.
NT-319692

లోన్స్

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త.. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ప్లాస్టిక్ ఫ్రీ జాతరకు సహకరించాలి

తాడ్వాయి : సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

- పరిసర షాపుల్లో డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలి
- అభివృద్ధి పనుల్లో నాణ్యత లేకపోతే చర్యలు
- తనిఖీ తర్వాతే బిల్లుల చెల్లింపు
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- కొండాయి మల్యాల గ్రామాల్లో పర్యటన
- సమ్మక్క, గోవిందరాజుల, నాగులమ్మకు మొక్కులు.. మేడారంలో సౌకర్యాలపై అధికారులతో సమీక్ష

తాడ్వాయి/ ఏటూరునాగారం ఫిబ్రవరి 3 : మేడారాన్ని ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఆమె మేడారం హరితహోటల్‌లో పంచాయతీరాజ్ డైరెక్టర్ హనుమంతరావుతో సౌకర్యాలపై అధికారులతో సమీక్ష, ఏటూరునాగారం మండలం కొండాయి, మల్యాల గ్రామాల్లోని సమ్మక్క, గోవిందరాజుల, నాగులమ్మ ఆలయాలను సందర్శించారు. జాతర పరిసరాలు, మరుగుదొడ్లను శుభ్రం గా ఉంచాలని ఆదేశించారు. ఆయా శాఖ అధికారులు పర్యవేక్షిస్తూ క్షేత్ర స్థాయిలో పనులు సవ్వంగా జరిగేలా చూడాలన్నారు. స్థానిక అధికారులకు తోడు జీహెచ్ఎంసీ, జీబ్ల్యూఎంసీ, ఇతర మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి అనుభవజ్ఞులైన అధికారులు, నైపుణ్యం ఉన్న సిబ్బంది సేవలను జాతరలో వాడుకోవాలని సూచించారు. జాతర ప్రాంతాన్ని సెక్టార్‌లుగా విభజించి సిబ్బందిని నియమించాలన్నారు. ముఖ్యంగా శానిటేషన్, మరుగుదొడ్లు, మంచినీటి ఏర్పాట్లపై దృష్టిసారించాలని ఆదేశించారు. షాపుల వద్ద డస్ట్‌బిన్లు వాడేలా ఆదేశాలు జారీ చేయాలని, ఎవరైనా విస్మరిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యం అధికారులతో సమీక్షలు జరుపుతున్నామని మంత్రి తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు మేడారం వచ్చేలా ఆహ్వాన పత్రాలు ఇవ్వడంతో పాటు ముఖ్యమంత్రిని సైతం జాతరకు ఆహ్వానించామన్నారు. జాతర పరిసర ప్రాంతాల్లో ఫోకస్ లైట్లను ఏర్పాటు చేయాలని, మిగిలిన పనులను మరో మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్ ఫ్రీ మేడారం జాతరగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, భక్తులు ప్రత్యామ్నాయంగా క్లాత్, జూట్, పేపర్ సంచులు తీసుకురావాలని కోరారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

జాతర అభివృద్ధి పనుల్లో నాణ్యత లేకుంటే చర్యలు తప్పవని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. కొండాయి, మల్యాల గ్రామాల్లో చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించారు. రహదారుల పనులు దాదాపు పూర్తి కావచ్చినట్లు తెలిపారు. కొండాయి నుంచి ఊరట్టం రహదారి విషయమై అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో చర్చించి రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేసిన అనంతరమే బిల్లులు చెల్లింపులు ఉంటాయన్నారు. గత ఏడాది వచ్చిన వరదలతో దొడ్ల సమీపంలోని వంతెన కొట్టుకపోవడంతో తాత్కాలికంగా నిర్మించిన రహదారిని మంత్రి పరిశీలించారు. జాతర సమయంలో వర్షాలు పడి వరదలు వచ్చినా రోడ్డు కొట్టుకుపోకుండా ఉండేందుకు ఇసుక బస్తాలు సిద్ధంగా పెట్టుకోవాలని ఆర్ అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వాగులో ఉన్న వరద వివరాలను తెలుసుకున్నారు. కొండాయిలోని గోవిందరాజుల గద్దె చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు, పూజారులు మంత్రిని కోరారు. వరదకు గ్రామాల్లోని ఇండ్లు కొట్టుకపోవడం, మునిగిపోయిన విషయమై చర్చించి కరకట్ట నిర్మాణం చేపట్టడమా, గ్రామాలను మరో చోటికి తరలించడమా అనే విషయంపై ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి నివేదిక తెప్పించుకుని ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. మంత్రి వెంట కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీవో అంకిత్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఏఎస్పీ సంకీర్త్, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఆర్‌అండ్‌బీ, ఈఎన్‌సీ, ఇంజినీరింగ్ అధికారులు, పూజారులు ఉన్నారు.

జాతరకు సన్నద్ధం కావాలి

- మేడారం దారుల వెంట వాహనాలు నిలుపకుండా చూడాలి
- భక్తులకు ఓపికతో సమాధానం ఇవ్వాలి
- మల్టీజోన్ ఐజీ తరుణ్‌జోషి
- జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- ములుగు ఎస్పీ పీ శబరీష్

సమావేశంలో మాట్లాడుతున్న మల్టీజోన్ ఐజీ తరుణ్‌జోషి

ములుగు, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): మేడారం మహా జాతరకు పోలీస్ శాఖ సన్నద్ధం కావాలని మల్టీజోన్ ఐజీ తరుణ్‌జోషి అన్నారు. శనివారం ములుగు ఎస్పీ కార్యాలయం, మేడారం కమాండ్ కంట్రోల్ రూంలో పోలీస్ శాఖ నోడల్ అధికారులతో ములుగు ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథిగా మల్టీజోన్ ఐజీ తరుణ్‌జోషి, గత జాతరలో విధులు నిర్వహించిన ఐపీఎస్ అధికారులు గౌష్ ఆలం, సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్‌లతో పాటు భూపాలపల్లి, సిరిసిల్ల జిల్లాల ఎస్పీలు కిరణ్‌ఖరే, అఖిల్‌మహాజన్, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్ పాల్గొన్నారు. గత జాతరలో తీసుకున్న చర్యలపై అధికారులకు ఐజీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మను దర్శించుకునేందుకు కోటిమంది పైచిలుకు భక్తులు వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. గత జాతరలో ట్రాఫిక్ విభాగానికి ఇన్‌చార్జిగా పనిచేశానని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా ముఖ్యమైన విభాగం ట్రాఫిక్ నిర్వహణనేనని అన్నారు. మేడారం దారుల వెంట వాహనాలు నిలుపకుండా చర్యలు చేపడుతూ ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనాలతో రూట్ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. అనుకోని విధంగా వాహనాలు చెడిపోతే 2కిలో మీటర్లకు ఒక టోయింగ్ వాహనం, జేసీబీలను సిద్ధంగా ఉంచాలన్నారు. భక్తులు అడిగే ప్రశ్నలకు ఓపికగా సమాధానం ఇస్తూ సానుకూలంగా స్పందించాలన్నారు. ఎస్పీ శబరీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జాతర పనులను వివరించారు. పై వివరణ అందించారు. అనంతరం మాట్లాడుతూ ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా రూట్ మొబైల్ పార్టీలను ఏర్పాటు చేసి ప్రతీ 4కిలో మీటర్లకు పోలీస్ ఔట్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని ఐజీకి వివరించారు. వీఐపీ, వీవీఐపీల భద్రత, సీసీ టీవీల పర్యవేక్షణపై అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఐజీతో పాటు పోలీస్ శాఖ అధికారులు మేడారం చేరుకుని తల్లులకు ప్రత్యేక పూజలు చేశారు. పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి సిబ్బందికి తగు సూచనలు అందించారు. ఈ సమావేశంలో ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ దూరం

కృష్ణకాలనీ : మాట్లాడుతున్న జడ్జి జయరాంరెడ్డి

కృష్ణకాలనీ/ములుగు రూరల్, ఫిబ్రవరి 3 : ఆరోగ్యకరమైన అలవాట్లే మనిషిని క్యాన్సర్ నుంచి కాపాడతాయని, ఈ వ్యాధిపై ప్రతి ఒక్క రూ అవగాహన కలిగి ఉండాలని భూపాలపల్లి, ములుగు జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు, సీనియర్ సివిల్ జడ్జిలు జయరాంరెడ్డి, టీ మాధవి అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో, ములుగు ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన అంతర్జాతీయ క్యాన్సర్ వ్యతిరేక దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయిలో క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలో అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ప్రజలు వ్యసనాలు, దురలవాట్లకు బానిసలు కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీదేవి, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎదులాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగడాల ఆనందరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెరుగు రవీందర్, రేగుల రాకేశ్, సురేందర్, డాక్టర్ రోహిణి, ఓనపాకల రాజయ్య, ములుగులో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పూజారి రఘు, కార్యదర్శి రమేశ్, కోశాధికారి కొండి సాంబశివ, న్యాయవాదులు వేణుగోపాలాచారి, మహేందర్, స్వామిదాస్, రాజ్‌కుమార్, చంద్రయ్య, వైద్యులు డాక్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రామప్పలో పర్యాటకుల సందడి

రామప్పలో పూజలు చేస్తున్న భక్తులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 3 : రామప్ప దేవాలయం శనివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి 10 వేల మంది రామలింగేశ్వరుడిని దర్శించుకుని పూజలు చేశారు. పూజరులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించారు. అనంతరం రామప్ప సరస్సుకు చేరుకొని బోటింగ్ చేశారు. మహబూబాబాద్ ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, పంచాయతీరాజ్ డైరెక్టర్ హన్మంతరావు, నెదర్లాండ్, అమెరికా దేశస్తులు ఆలయాన్ని సందర్శించారు. వారి వెంట పోలీస్, రెవెన్యూ, టూరిజం, దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

ములుగు ఎస్పీ కార్యాలయ స్థల పరిశీలన

ఎస్పీ కార్యాలయ స్థలాన్ని పరిశీలిస్తున్న ఐజీ రమేశ్, పక్కన ఎస్పీ శబరీష్

ములుగురూరల్, ఫిబ్రవరి 3 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో జిల్లా ఎస్పీ కార్యాలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఐజీ ఎం రమేశ్ శనివారం పరిశీలించారు. ఎస్పీ శబరీష్ కార్యాలయ నిర్మాణ నమూనాలను మ్యాప్‌ల ద్వారా ఆయనకు వివరించారు. అలాగే డీపీవో కార్యాలయం, పరేడ్ గ్రౌండ్, సిబ్బంది వసతి గృహాల నిర్మాణాల నమూనాలను అధికారులకు వివరించారు. ఆయన వెంట అదనపు ఎస్పీ సదానందం, చీఫ్ ఇంజినీర్ తులసీధర్, ఈఈ శ్రీనివాస్, డీఈ ఖాజాఅబ్దుల్ అజిజ్, 5వ బెటాలియన్ డీఎస్పీ సుమణినాయక్, ఏఈ అనిల్‌కుమార్, ఎస్సై వెంకటేశ్వర్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మల్లూర్, ఫిబ్రవరి 3 : మండలంలోని తాడిచర్ల ఎంపీడీవో కార్యాలయం సమీపంలో శనివారం వాటర్ ట్యాంకర్‌ను బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం పెద్దతూండ్ల గ్రామానికి చెందిన అనిపెద్ది సాయి వినయ్ (18), జంగ మధుకర్ బైక్‌పై తాడిచర్ల నుంచి మల్లారం వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో మల్లారం-తాడిచర్ల మధ్య రోడ్డుకు నీళ్లు కొడుతున్న ఏఎమ్మార్ కంపెనీకి చెందిన వాటర్ ట్యాంకర్‌ను వారు వేగంగా ఢీకొట్టారు.

ఈ ఘటనలో సాయి వినయ్ అక్కడికక్కడే మృతి చెందగా, మధుకర్ తీవ్రంగా గాయపడడంతో భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు. కాగా, మృతుడి కుటుంబ సభ్యులు ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ఏఎమ్మార్ కంపెనీ ముందు ధర్నాకు దిగగా, కొయ్యూరు పోలీసులు అక్కడకు చేరుకొని పరిస్థితి అదుపుతప్పకుండా బందోబస్తు చేపట్టారు.

గిరిజనుల భూములపై పెత్తనం

తాడ్వాయి, ఫిబ్రవరి 3 : మేడారం జాతర పరిసరాల్లోని ఆదివాసి గిరిజనుల భూములపై ఓ గిరిజనేతరుడు పెత్తనం చేస్తున్నాడు. భూమి యజమానులకు తెలియకుండానే లీజుకు ఇస్తుండటంతో బాధితులు సదరు వ్యక్తితో గొడవకు దిగారు. దీంతో స్థానిక యువకుల సహకారంతో భూమి యజమానిని బెదిరింపులకు గురిచేశాడు. గద్దెల నుంచి జంపన్నవాగు వెళ్లే దారివెంట స్థానిక ఆదివాసీలు వ్యవసాయ భూములు ఉన్నాయి.జాతర సమయంలో ఈ దారిలో వ్యాపారం ఎక్కువగా జరుగుతుండడంతో ఇక్కడ షాపుల ఏర్పాటుకు వ్యాపారులు ఆసక్తి చూపిస్తారు. దీంతో గోవిందరావుపేట మండలానికి చెందిన గిరిజనేతర వ్యక్తి స్థానిక ఆదివాసీలను అడ్డుపెట్టుకుని భూ యజమానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా లీజుకు ఇచ్చాడు. దీంతో బాధితుడు అక్కడికి చేరుకొనిషాపులు తొలిగించాలని గొడవకు దిగాడు. అక్కడికి చేరుకున్న లీజుకు ఇచ్చిన వ్యక్తి స్థానిక ఆదివాసీలతో వచ్చి లీజు డబ్బులు ఇస్తానని, భూ యజమానిని బెదిరింపులకు గురిచేశాడు. ఈ విషయమై పోలీసులను సంప్రదించానని, సదరు వ్యక్తిపై కేసు పెడతానని బాధితుడు తెలిపాడు.

స్లాట్ బుక్ చేసుకున్న వారికే సదరం

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 3 : మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకున్న వారు మాత్రమే భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ఈనెల 5, 6 తేదీల్లో నిర్వహించే సదరం క్యాంప్‌నకు హాజరుకావాలని డీఆర్‌డీవో పురుషోత్తం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆర్థోపెడిక్, వినికిడి, మానసిక, కంటిచూపు తదితర దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

దళితబంధు నిధులు విడుదల చేయాలి

మంగపేట, ఫిబ్రవరి 3 : దళిత బంధు పథకంలో భాగంగా రెండో విడుత ఎంపికైన లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం దళితులు ఒక్కరోజు నిరాహార దీక్ష చేశారు. వారికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. నిరుపేద దళిత కుటుంబాల్లో వెలుగులు నింపాలని మాజీ సీఎం కేసీఆర్ దళితబంధు ప్రవేశ పెట్టారని చెప్పారు. అంతేకాకుండా మొదటి విడుత లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేట్లు తెలిపారు. రెండో విడుత సైతం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు తెరువడం, గత ప్రభుత్వం నుంచి నిధుల కేటాయింపు సైతం పూర్తి కాగా ఎన్నికల కోడ్ కారణంగా మంజూరు కాలేదన్నారు. లబ్ధిదారుల పరిస్థితిని అర్థం చేసుకొని ప్రస్తుత ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో ఆయా గ్రామాలకు చెందిన దళితులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 3 : ఈ నెల 28న నేషనల్ సైన్స్‌డేను పురస్కరించుకొని పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్, జిల్లా సైన్స్ అధికారి బీ స్వామి శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు వ్యర్థాలను తగ్గించడం, ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంబించడం, సుస్థిరమైన ఆహార విధానాలను స్వీకరించడం, ఒకేసారి వినియోగించే ప్లాస్టిక్, నీటిని ఆదా తదితర అంశాలపై పెయింటింగ్, కవితలు, పాటలు, వక్తృత్వ పోటీలుంటాయన్నారు.7న పాఠశాల, 10,మండల, 12న జిల్లా స్థాయిలో నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే 28న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే రాష్ట్రస్థాయి వేడుకల్లో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తామని వారు పేర్కొన్నారు.

'మినీ మేడారం' పనుల పరిశీలన

రేగొండ, ఫిబ్రవరి 3 : మండలంలోని తిరుమలగిరి శివారు పాండవుల గుట్టలో నిర్వహించే మినీ మేడారం జాతర పనులను శనివారం తహసీల్దార్ సత్యనారాయణస్వామి పరిశీలించారు. షెడ్లు, మరుగుదొడ్లు, రోడ్లు, నీటి వసతులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎఫ్ఆర్వో నాగరాజు, ఏఈ సతీశ్‌బాబు తదితరులున్నారు.

అసిస్టెంట్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

కాటారం, ఫిబ్రవరి 3 : మండల కేంద్రంలోని పలు ఆస్పత్రులు, మెడికల్ షాపులో ఔషధ నియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అరవింద్ ప్రథమ చికిత్స కేంద్రంలో అనుమతులు లేకుండా విక్రయిస్తున్న రూ. 80 వేల విలువైన ఔషధాలను సీజ్ చేసి నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. ఆమె వెంట భూపాలపల్లి, వరంగల్, జనగామ డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు పావని, అరవింద్, బాలకృష్ణ ఉన్నారు.

భక్తులకు తృటిలో తప్పిన ప్రమాదం

ములుగురూరల్, ఫిబ్రవరి 3 : మేడారం జాతరకు కారులో వెళ్తున్న భక్తులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. హనుమకొండ నుంచి కుటుంబం తవేరా వాహనంలో మేడారంకు వస్తున్నది. ములుగు మండలం పందికుంట-జాకారం గ్రామాల మధ్య జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న కారణంగా దుమ్ము లేవడంతో దారి కనిపించక వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో భక్తులకు ఎవరికి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.

మాజీ మంత్రి హరీశ్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు